క్లుప్తంగా

ఆర్థికసాయం



కొడకండ్ల: నర్సింగాపురం గ్రామానికి చెందిన సుదగాని నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఉపేందర్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పనస రాములు, సత్తన్న, నాగయ్య, శ్రీను, ఉప్పలయ్య, శంకరయ్య, శ్రీను, సోమయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండ

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోనీ సీతారాంపురంలో రుద్రోజు కనకమ్మ, నీర్మాలలో దక్షిణమూర్తి మృతి చెందగా ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అపంతనం ఆయన మాట్లాడారు. నాయకులు కాసాని సత్తన్న,ఆవుల యాకయ్య, పైండ్ల అశోక్, బస్వా శంకర్,వెంకన్న, కుసుంబ భాస్కర్, పెండెం విజయ్, పెద్ది యాకన్న, కొండయ్య, నిమ్మల గణేష్, రాజు ఉన్నారు.

రజకులకు ఐదు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

పాలకుర్తి: రజకులకు అన్ని పార్టీలు ఐదు అసెంబ్లీ సీట్లను కేటాయించాలని రజక రిజర్వేషన్ సమితి నాయకులు అన్నారు. ఆదివారం పాలకుర్తిలో రజక రిజర్వేషన్ సమితి కోఆర్డినేటర్ కోలిపాక రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ నాయకులు మాట్లాడారు. ఏక పక్షంగా ఐదు అసెంబ్లీ స్థానాలు కేటాయించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులను రంగంలోకి దింపి గెలుపు కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు. జాతీయ సమితి నాయకుడు నడిమింటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడుగోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, చిట్యాల సంపత్, రజక సంఘం నాయకులు ఉల్లెంగుల యాదగిరి, జలేందర్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

లింగాలఘణపురం: లింగాలఘణపురం గ్రామ ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా కాశబోయిన చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా ఆకుల భాస్కర్, కార్యదర్శిగా దండు భాస్కర్, కమిటీ సభ్యులుగా ప్రభాకర్, యాదగిరి, ఆకుల రవి, స్వామి, చొడబోయిన ఉప్పలయ్య, ఆరె మశ్చెందర్, పంగ శ్రీశైలం, రాజు, వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.

చెత్తను తొలగించిన సర్పంచ్



బచ్చన్నపేట: పడమటికేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్ స్వయంగా చీపురు చేత పట్టి గ్రామ పంచాయితీలోని పరిసరాల్లో ఆదివారం చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని జీపీ సిబ్బంది తమ హక్కుల కోసం అనేక విధాలుగా పోరాటాలు, సమ్మెను చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు.

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



జనగామ రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బూట్లు వేసుకొని పూలమాల వేయడం సరికాదని, తక్షణమే క్షమాపణ చెప్పాలని దళిత సంఘం నాయకుడు గిరిమల్లె రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కొమ్మూరి వెంటనే అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి క్షమాపన చెప్పాలని అన్నారు. విజయ్, ఉపేందర్, ప్రసాద్, ఆనంద్, లక్ష్మణ్, లెనిన్, ప్రవీన్, చిరంజీవి పాల్గొన్నారు.

రేపు జయశంకర్ ఎండోమెంట్ లెక్చర్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఆచా ర్య జయశంకర్ ఎండోమెంట్ లెక్చర్‌ను ఈనెల 8న ఉదయం 11 గంటలకు క్యాంపస్‌లోని పరిపాలనా భవనంలోని సెనేట్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ది తెలంగాణ ప్రాబ్లమ్ హిస్టారిక్ పరస్పెక్టివ్ అనే అంశంపై హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ హిస్టరీ విభాగం రిటైర్డ్ ఆచార్యులు అడపా సత్యనారాయణ స్మారక ఉపాన్యాసం చేస్తారని తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



రఘునాథపల్లి: నివాళులర్పిస్తున్న వారాల రమేష్ తదితరులు



దేవరుప్పుల: నివాళులర్పిస్తున్న ఎంపీపీ సావిత్రి

జనగామ రూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాలతోపాటు పురవీధుల్లోని ఆయన స్మారక విగ్రహాల వద్ద పూలమాలలతో ఘననివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆదివారం జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నాయకులు గవ్వాని నాగేశ్వర్, పెండ్లి మల్లారెడ్డి, గన్నోజు మధు, రాజు, శాగ నాగేష్, శంకర్, అంజయ్య, విష్ణు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



జనగామ: తెలుగు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో..

దేవరుప్పులలో..

దేవరుప్పుల: తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ జయంతి పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి ఎంపీపీ బస్వ సావిత్రి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బిల్లా అంజమ్మయాదవ రెడ్డి, మూఢశంకర్ నాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి చెప్యాలా పద్మ, బొనగిరి యాదగిరి, మహమ్మద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

కొడకండ్ల: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను మండలకేంద్రంలోని టీఎస్ఆర్‌ఎస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఏటీపీ స్రవంతి ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



కొడకండ్లలో..



జనగామలో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో..



జనగామ గ్రంథాలయంలో..

గద్దర్ మృతి ఉద్యమాలకు తీరనిలోటు

దేవరుప్పుల: తెలంగాణ ప్రాంతంలో అణచివేతకు గురయ్యే ప్రజానీకం కోసం నిరంతర నౌకగా కొనసాగే గద్దర్ మృతి విప్లవోద్యమాలకు తీరనిలోటని సీపీఐ, సీపీఐం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సింగారపు రమేష్, వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి వేర్వేరు ప్రకటనలో అన్నారు. వీరితోపాటు సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ్మ, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

సమాజంపై అవగాహన కల్పించిన గద్దర్

చిల్పూరు: సమాజంపై ఎంతో అవగాహన కల్పించిన మహావ్యక్తి గద్దర్ అని మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన మారపాక రమేష్ అన్నారు. . ఆయన స్ఫూర్తితోనే తాను ఎల్‌ఎల్‌బీ పూర్తిచేశాను తెలిపారు. ప్రస్తుతం గద్దర్ సూచనల మేరకు ఎం ఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన రమేష్ గద్దర్ మృతిపై తీవ్ర సంతాపం తెలిపారు.

గద్దర్ మృతిపై సీఎం కేసీఆర్ తీరు శోచనీయం

దేవరుప్పుల: అసెంబ్లీ జరిగే సమయంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అకాల మృతి తెలిసినా సీఎం కేసీఆర్ వ్యవహరించిన తీరు శోచనీయమనీ ఉస్మానియా విద్యార్థి జెఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీ అన్నారు. ఆదివారం రాత్రి జనగామ–సూర్యాపేట ర హదారి సింగరాజుపల్లిలోని అల్లూరి సీతారామ రాజు స్మారక విగ్రహం వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ మృతికి సంతాపసూచికంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రపోషించిన గద్దర్‌ను స్మరించుకోవాల్సిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీరు ఉద్యమకారుల పట్ల వివక్షతకు నిదర్శనంగా పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమాల పట్ల చిత్తశుద్ధి ఉంటే గద్దర్ అంత్యక్రియలు ప్రభుత్వం పరంగా నిర్వహించి సంతాపదినాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ పెద్ద మల్లారెడ్డి, కొండ చిన్న మల్లారెడ్డి, నల్ల యాదగిరి, కొంగరి రాములు, అటికం నర్సయ్య, ల్లయ్య, మేకపోతుల నర్సింహ, కొమ్ము నాగయ్య, నల్ల పవన్ కళ్యాణ్, కిరణ్, వేణు, కత్తుల సంపత్, జోగు నర్సయ్య, రాములు, శ్రీశైలం, వినోద్, సంతోష్, లక్ష్మణ్, నల్ల ప్రణయ్, రాము, బన్నీ తదితరులు పాల్గొన్నారు

గద్దర్ ఆశయసాధనకు పాటుపడాలి

జనగామ: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన పాటలతో చైతన్య పరచి ఏకతాటిపై నడిపించిన ప్రజా గాయకుడు విఠల్ రావు (గద్దర్) మరణం తీరని లోటని తెలుగు దేశం పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీ రామిని హరీష్ అన్నారు. ఆదివారం పట్టణంలో గద్దర్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి ఆయన ఆశయ సాధనకు నేటి యువతరం పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

2011లో ఖిలాషాపూర్‌కు..

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్‌లో 2011 సంవత్సరంలో జరిగిన స్వచ్ఛంద మద్య బహిష్కరణ ఉద్యమంలో గ్రామంలో చేపట్టిన దీక్షలను గద్దర్ సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా తన ఆట, పాటలతో గ్రామస్తులను ఆకట్టుకున్నారు.

పాలకుర్తిలో గద్దర్ పర్యటన



పాలకుర్తి: మండలంలోని పాలకుర్తి, బమ్మెర, విస్నూరు, చెన్నూరు తదితర గ్రామాల్లో ప్రజా కవి గద్దర్ పర్యటించారు. ఆదివారం ఆయన మృతి చెందడంతో ఇక్కడి ప్రజలు హతాశులయ్యారు.

గద్దర్‌కు ఘన నివాళి



కొడకండ్ల: జనం గుండె చప్పుడై గళమెత్తిన ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి మండలకేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్ర పటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. భిక్షపతి, మనోహర్, హరగోపాల్, వీర్యానాయక్, శ్రీవర్ధ, సాయికుమార్, శ్రవణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన కావటి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్ ఆదివారం పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మూల రాములు, అర్జుల సంపత్‌రెడ్డి, పండుగ సాయిలు, కాసాని గాలయ్య, నీల సంపత్, కనుకయ్య, రాజు, బలరాం, కార్తీక్, బాలకృష్ణ, ఎల్లయ్య, నాగరాజు, సంపత్, బాలరాజు, కనకరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే



కొడకండ్ల: మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఆదివారం ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలను విద్యార్థినులు ఘనంగా జరుపుకొన్నారు. ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకొని స్నేహబంధాన్ని, ఆత్మీయతను చాటుకొన్నారు.

నేత్ర వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని శ్రీసాయి ఆస్పత్రిలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడిన నేత్ర వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి హనుమకొండ శరత్ ఐ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఆమంచ మధుసూధన్, నిర్మలాదేవి, బత్తిని సురేందర్, డాక్టర్ ఆర్‌డీ చారి, ఎండీ.దస్తగిరి, సీహెచ్.నాగేశ్వరరావు, సామల ఉపేందర్, అయిత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నేత్ర వైద్య శిబిరంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు

కొనసాగుతున్న సాహిత్యోత్సవాలు

హన్మకొండ కల్చరల్ : వరంగల్ సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సాహిత్యోత్సవాలు ఆది వారం మూడో రోజు కొనసాగా యి. సహృదయ అధ్యక్షుడు గన్నమరాజు గిరిజామనోహరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్యులు సాగి కమలాకర శర్మ, విశిష్ట అతిథులుగా కరీంనగర్‌కు చెందిన అష్టావధాని డాక్టర్ గంగ్ర లక్ష్మణరావు, ధరిపల్లి రఘురామ్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత దరిపల్లి వేంకట నరసింహాచార్య రచించిన పురాణవైర గ్రంథమాల- జ్ఞాన విజ్ఞానం గ్రంథావిష్కరణ చేశారు.

దూరవిద్యతో లక్ష్యాలను చేరుకోవచ్చు

కేయూ క్యాంపస్: దూరవిద్య ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవచ్చని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం సాయంత్రం కేయూలోని దూరవిద్య కేంద్రం జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో నిర్వహించిన సర్టిఫికెట్ల ప్రదా నోత్స వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చదువును మధ్యలో ఆపేసిన వారికి మళ్లీ చదువుకునేలా దూరవిద్య అందుబాటులో ఉందన్నారు. గాత్రసంగీతం, మిమిక్రీలో శిక్షణ పొందిన వి ద్యార్థులకు రిజిస్ట్రార్, పరీక్షల నియంత్రణాధి కారి మల్లారెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

లలిత సహస్రనామార్చన పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ శివాలయంలో ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాలకు చెందిన ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో శ్రీలలితాదేవి అమ్మవారికి సహస్రనామార్చన పూజలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేకంగా 33 రకాల ప్రసాదాలను తయారు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అధిక శ్రావణమాసంలో శ్రీలలితాదేవి అమ్మవారికి, వాసవీమాతకు పూజలు చేయడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ఆర్యవైశ్య మహిళలు బెలిదె కావ్య, గన్ను సునీత, గన్ను కళావతి, యాద శ్రీలత, పార్శి జమున, తెల్లాకుల రేవతి, గోలి పద్మ, కవిత, రాధిక, కావ్య, రమాదేవి పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మహిళలు

వరద బాధితులకు సామగ్రి పంపిణీ

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మేడారంలోని వరద బాధితులకు వస్తు సామగ్రిని పంపిణీ చేశారు. వరద బాధితుల దుస్థితిపై చలించిన సభ్యులు వారికి అండగా సహాయం చేయాలనే సంకల్పంతో స్థానికంగా విరాళాలు సేకరించి నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, లుంగీలు, చీరలు, టవల్స్‌ను తీసుకెళ్లి అందజేశారు. తమకు తోచిన సాయం చేసేందుకు సహకరించిన దాతలకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సోసైటీ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, నరేష్, శ్రీను, అశోక్, సంధ్య, రమేష్, మమత, అరుణ్‌గోపాల్, సౌజన్య, సతీష్, రవి, అక్బర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



సామగ్రి పంపిణీలో సొసైటీ సభ్యులు

విద్యార్థులకు యూనిఫాం అందజేత

జనగామ రూరల్: వివేకానంద సేవా సమితీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం వర్ధన్ అనాథాశ్రమంలో పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్, నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితీ జిల్లా కార్యదర్శి దొంతుల శేఖర్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవా అనే వివేకానందుని సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని సేవా సమితీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితీ సభ్యులు పకీరు యాదగిరిరెడ్డి, దాతలు దొంతుల జ్యోతి, ఫకీర్ ఎల్లమ్మ, ప్రమీల, రాజమణితోపాటు తదితరులు పాల్గొన్నారు.



యూనిఫామ్స్‌తో చిన్నారులు

అధికారుల పని తీరుపై అసహనం

మండల సమావేశంలో సభ్యులు

బచ్చన్నపేట: మండలంలోని ఆయాగ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభం అయిన వెంటనే స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వినతి పత్రం అందించారు. దీనిపై తీర్మానాలు అధికారులకు పంపించాలన్నారు. ఈజీఎస్ పై ఏపీఓ మాట్లాడుతుండగా, క్రీడాప్రాంగణాలు, ఇంకుడు గుంతలకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని సర్పంచ్‌లు రవీందర్, మల్లేషం ప్రశ్నించారు. బిల్లులు వచ్చే వరకు జీపీ నుంచి ఎలాంటి తీర్మానాలు ఇవ్వమని తెలిపారు. రేషన్ సమస్యలు ఉన్నాయని నూతన డీలర్లను నిమించాలని కోరారు. ఇటుకాలపల్లి రామచంద్రాపూర్, విద్యుత్ లైన్‌మెన్ ప్రజాప్రతినిధులపై నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని తక్షనం చర్య తీసుకోవాలని ఎంపీటీసీల ఫోరం కనకయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీఓ రఘురామకృష్ణ, ప్రజాప్రతినిధులు ఉనన్నారు.

డాక్టర్ పట్టా పొందిన మల్కాపూర్ వాసి

చిల్పూరు: మల్కాపూర్‌లోని పేద కుటుంబానికి చెందిన మాజీ సర్పంచ్ నామాల రాజేశ్వరీ–మల్లేషం కూతురు నిహారిక డాక్టర్ పట్టా పొందింది. నిహారిక చిన్న నాటి నుంచి చదువులో ఎంతో చురుకుగా ఉన్నా ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్తోమత లేక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివింది. అనంతరం ఇంటర్ బైపీసీ చేసి జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించి నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శనివారం కోర్సు పూర్తి చేసి డాక్టర్ పట్టా పొందింది. కాగా, నిహారిక డాక్టర్ పట్టా పొందడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ వంశి, ఎంపీటీసీ సుధాకర్ తదితరులు ఆమెను అభినందించారు.



న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



జనగామ రూరల్: ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు



కొడకండ్ల: మాట్లాడుతున్న సురేష్‌నాయక్



రఘునాథపల్లి: మాట్లాడుతున్న రాజేష్‌గౌడ్

రఘునాథపల్లి: పల్లెల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధికి అవిశ్రాంతిగా కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ మండల పరిషత్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరింది. కార్యక్రమంలో సంఘం నాయకులు బుస్సారి సత్యనారాయణ, నల్ల రాజయ్య, నీలం మోహన్, కొయ్యడ భిక్షపతి, ఎల్లయ్య, కుమార్, షారోన్, లాల్‌సింగ్, బుచ్చయ్య, శ్రీనివాస్, లక్ష్మినర్సింహ, యాదలక్ష్మి, భారతి, సుజాత, లక్ష్మి, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డికి వినతి

జనగామ రూరల్: జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనగామకు వచ్చిన ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని వారు ఆవేదన వెలిబుచ్చారు. నాయకులు మల్లేషం జీపీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

దేవరుప్పుల: తెలంగాణ అమరుల కన్న కలల సాకారంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని జీపీ ఉద్యోగుల, కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జీపీ కార్మికుల దీక్ష వద్ద తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు ఆధ్వర్యంలో తమ వినతుల గోసతో పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు వంటవర్పు కార్యక్రమం నిర్వహించారు.

కొడకండ్ల: నెల రోజులకు పైగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం జీపీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల డిమాండ్‌లను నేరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సోమనర్సయ్య, రమేష్, భిక్షపతి, రాజు, మనోహర్, శ్రీవర్ధ, వంశీకృష్ణ, కదారి శివరాములు, హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చయ్యగౌడ్‌కు కార్మిక వైభవరత్న అవార్డు



హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ లైన్ ఇన్స్‌పెక్టర్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (327) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మచ్చిక బుచ్చయ్యగౌడ్ కార్మిక వైభవరత్న అవార్డు అందుకున్నారు. ట్రేడ్ యూనియన్ నాయకుడిగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు చేస్తున్న కృషిని గుర్తించిన లలిత సమాఖ్య స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని హరిహరా కళాభవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో బుచ్చ య్య గౌడ్‌కు కళా సమాఖ్య ప్రతినిధులు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్య గౌడ్‌ను యూనియన్ నాయకులు అభినందించారు.